90వ సారి రక్తదానం..

ప్రజాశక్తి - కరప

జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా 90వసారి అభయ బ్లడ్ బ్యాంక్‌లో మంగళవారం మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు రక్తదానం చేశారు. గత 30 సంవత్సరాల కాలంలో 90 సార్లు రక్తదానం చేశానని, 53 సంవత్సరాలు వయస్సులో రావడంతో ఇకపై రక్తదానంకు విరమణ ఇస్తున్నట్లు తెలిపారు. నాకు అన్ని విధాలుగా సహకరించిన వివిధ బ్లడ్ బ్యాంకు నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం చేస్తున్న తాతీలు

చిక్కని చిరుత జాడ

- 25 రోజులుగా జిల్లాలో మకాం
- బర్రిలంక నుంచి అదృశ్యం
- అటవీశాఖ అధికారుల విఫలయత్నం

ప్రజాశక్తి- రావులపాలెం, కడియం

జిల్లాలో చిరుత కలకలం రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. 25 రోజుల క్రితం దివాన్‌చెరువు అటవీ ప్రాంతంలోని దూరదర్శన్ కేంద్రం కార్యాలయం ఆవరణలో చిరుత అడుగుజాడలను తొలిసారిగా అధికారులు గుర్తించారు. తాజాగా ఈ చిరుత కడియం మండలం బుర్రిలంకలో సంచరిస్తున్నట్లు ఇటీవల అటవీశాఖ అధికారులు ధ్రువీకరించారు. ప్రస్తుతం మూడు రోజులుగా ఇక్కడ చిరుత జాడ కానరాలేదు. గోదావరి లంకల్లో ఉన్నట్టు వార్తలు వచ్చాయి. అయితే అక్కడ పరిశీలించిన అధికారులు అక్కడ కూడా చిరుత జాడలు ఏవీ కనిపించలేదని స్పష్టం చేశారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు భయాందోళనలోనే జీవిస్తున్నారు.

జిల్లాలో సంచరిస్తున్న చిరుత సమీపంలో ఉన్న మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతం నుంచి వచ్చిందని అధికారులు అభిప్రాయపడ్డారు. కాని నేటికీ దీన్ని ధ్రువీకరించలేదు. ఒక్కటే వచ్చిందా..? లేక జంటగా వచ్చిందా..? అనే అనుమానం కూడా వ్యక్తమైంది. అయితే 15 రోజుల తరువాత ఒక చిరుత మాత్రమే వచ్చినట్టు వారు నిర్ధారణకు వచ్చారు. కడియం మండలంలోని బుర్రిలంకలోని ఒక నర్సరీలో చిరుతపులి పాదముద్రలను గుర్తించారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు, సోలార్ సిసి కెమెరాలను అమర్చి గాలింపు చేపట్టారు. ట్రాప్ బోన్‌లను సైతం ఏర్పాటు చేశారు. కాని ఎక్కడ చిరుత జాడ కానరాలేదు. గత నాలుగు రోజులుగా ఎలాంటి జాడ కనిపించలేదని కోనసీమ జిల్లా ఫారెస్టు అధికారి ఎంవీ ప్రసాదరావు స్పష్టం చేశారు. గత నెల 28న గోదావరి లంకల్లో చిరుతను చూశామని కొంత మంది మత్స్యకారులు తెలిపారన్నారు.

కడియం నర్సరీల్లో చిరుత పాదముద్రలను పరిశీలిస్తున్న అటవీ అధికారులు



చిరుత(ఫైల్)

దీంతో ఆ ప్రాంతంలో డ్రోన్ కెమెరాలతో పరిశీలించామని, బోటులో వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించామని అక్కడ కూడా చిరుతకు సంబంధించి ఎలాంటి జాడ కనిపించలేదని ఆయన స్పష్టం చేశారు. అక్కడ చిరుత లేదని తెలిపారు. దీంతో అటు కోనసీమ, ఇటు తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అధికారుల విఫలయత్నం

చిరుతను బంధించేందుకు అటవీశాఖ అధికారులు విఫలయత్నం చేస్తున్నారు. దివాన్ చెరువు రిజర్వ్ ఫారెస్టులో 70 ట్రాప్ కెమెరాలను అమర్చి చిరుత కదలికలను పరిశీలిస్తూ వచ్చారు. దాన్ని బంధించేందుకు 7 బోన్‌లను కూడా అమర్చారు. తాజాగా చిరుత దిశ మార్చడంతో కడియంలో 20 ట్రాప్ కెమెరాలు, 5 సోలార్ బేస్డ్ సిసి కెమెరాలను అమర్చారు. రెండు బోనులను అక్కడ కూడా అమర్చారు. ప్రస్తుతం 5 బృందాలు గాలిస్తున్నాయి. 60 మంది అటవీ సిబ్బంది డ్రోన్లతోనూ జల్లెడ పడుతున్నారు. కాని ఇప్పటి వరకూ చేసిన ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. అధికారుల ప్రణాళికలకు అనుగుణంగా బోనులోకి వెళ్తే సరే లేకుంటే మేకపై దాడి చేస్తే తగు జాగ్రత్తలు తీసుకుని మత్తు ఇంజక్షన్ ఇచ్చేందుకు సైతం సిద్ధపడినా చిరుత జాడ లేక అంతా అయోమయంలో పడ్డారు.

ప్రజల్లో ఆందోళన

జిల్లాలో చిరుత సంచారంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది. వర్షాకాలంలో మొక్కల ఎగుతమలు దిగుమతులు అధికంగా జరుగుతుంటాయి. నర్సరీల మధ్యగా చిరుత సంచారం నేపథ్యంలో కూలీల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దాదాపు 4 వేల ఎకరాల్లో ఉన్న నర్సరీల్లో 30 వేలకు మందిగా కూలీలు పనిచేస్తున్నారు. నర్సరీలను అనుకునే జనావాసాలు కూడా ఉండటంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. ప్రస్తుతం చిరుత సంచారంతో కొంత మంది కూలీలు పనులకు కూడా వెళ్లడం లేదు.

కంగారు పడొద్దు

చిరుతపులి కనిపిస్తే కంగారు పడి పరిగెట్టరాదని డిఎఫ్‌ఒ సూచించారు. నిజంగా పులి ఎదురుపడితే దాన్ని చూస్తూ చేతులు పైకి ఎత్తి బిగ్గరగా అరుస్తూ వెనుకు మరలాలన్నారు. జాగ్రత్తగా అక్కడ నుంచి తప్పుకోవాలన్నారు. తనకంటే ఎత్తయిన జంతువులు, మనుషులపైకి చిరుత దాడి చేయదని తెలిపారు. కంగారు పడి పరిగెడితే దాడి చేస్తుందని సూచించారు. బయట ఒంటరిగా తిరుగరాదని, గుంపులుగా వెళ్లాలని, కర్ర టార్చ్ లైట్‌తో బయటకు వెళ్లాలని సూచించారు. గోదావరి పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

అసత్య ప్రసారాలు చేస్తే చర్యలు

చిరుతపులి విషయంలో అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. గోదావరి లంకల్లో సిబ్బంది బృందాలుగా ఏర్పడి అన్వేషణ కొనసాగిస్తున్నామని తెలిపారు. కడియం నర్సరీలలో పనిచేసే వారికి చుట్టు పక్కల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. చిరుత కోసం గాలింపు చేపడుతూనే మరో పక్క తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

కలెక్టరేట్ వద్ద దీక్ష చేస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలి

కలెక్టరేట్ వద్ద విద్యార్థి, యువజన సంఘాల దీక్షలో నేతల డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

ఎందరో ప్రాణబలిదాణాల ద్వారా ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరనణను తక్షణమే ఆపాలని వివిధ ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబి, సిహెచ్.రాజకుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ నిరసనకారులకు దండులు వేసి నిరసన దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.బాబి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, విద్యార్థి జెఎసి నాయకులు బుల్లి రాజు, పిడిఎస్‌యు(వి) జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేట్‌కరణ వెంటనే ఆపాలని, ఉద్యోగుల బలవంతపు బదిలీలు, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, సొంత గనులు కేటాయించాలని, విశాఖ ఉక్కును సెయిల్‌లో వీలీనం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం లడ్డుపై కాకుండా విద్యార్థి, యువజనుల భవిష్యత్తు కోసం దీక్షలు చేయాలని హితవు పలికారు. విశాఖ స్టీల్ ప్లాంట్ 32 మంది బలిదానాలతో ఏర్పడిందని, అలాంటి సంస్థను ప్రయివేటీకరణ చేయడం దురదృష్టమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వలన సుమారు 20 లక్షల కుటుంబాలు బతుకుతున్నాయని, దేశ సంపదని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రయివేటీకరణ ఆపకుంటే ఉమ్మడి ప్రజా సంఘాల కార్యచరణ సిద్ధం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, మణికంఠ, చిన్ని, లోవరాజు, గోపాలం, జయరాం, ఆదర్శ్ కార్తీక్, అమృత, సూర్య, ఎఐవైఎఫ్ నాయకులు ఎం.వీరబాబు, జామి సింహాద్రి, అనిల్, విద్యార్థి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

4న భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - పిఠాపురం

ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలంటూ ఈ నెల 4న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఈశ్వర రావు పిలుపునిచ్చారు. మంగళవారం రాపర్తి రోడ్డులోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా ఆ పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఇసుకను అందుబాటులోకి తేకపోవడంతో గృహ నిర్మాణ, అనుబంధ కార్మికులు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ నెల 4వ తేదీన మండల కేంద్రాల్లో నిర్వహించే ధర్నా కార్యక్రమాల్లో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

'జమిలి' రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

ప్రజాశక్తి - కాకినాడ

సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎంపీ డాక్టర్ బాబూరావు

తాజాగా కేంద్ర కేబినెట్ ఆమోదించిన జమిలి ఎన్నికల విధానం భారత రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు తెలిపారు. స్థానిక కచేరిపేట యుటిఎఫ్ హోంలో రఘుపతి వెంకట రత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 'జమిలి ఎన్నికలు - పర్యవసానాలు' అనే అంశంపై సదస్సు జరిగింది. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డాక్టర్ బాబూరావు మాట్లాడారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో జమిలి ఎన్నికలపై వేసిన కమిటీ 1200 పేజీలకుపైగా నివేదిక ఇచ్చిందన్నారు. తరచూ ఎన్నికల నిర్వహణ వల్ల నిధుల ఖర్చు, సమయం వృధా వంటి విషయాలు పేర్కొనడం శోచనీయమన్నారు. దేశ బడ్జెట్‌లో ఎన్నికల వ్యయం చాలా నామమాత్రంగా ఉంటుందన్నారు. ఎన్నికైన పాలకులకు 60 నెలల సమయం ఉంటే అన్ని రకాల ఎన్నికలకు 3 నెలలు సరిపోతుందని, ప్రభుత్వ నిర్వహణకు 57 నెలలు సరిపోదా? అని ప్రశ్నించారు. కేంద్ర పాలకులు ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. గడిచిన ఎన్నికల్లో బిజెపి 400 స్థానాలు గెలిచి ఉంటే, పాలన వారి ఇష్టారాజ్యంగా ఉండేదన్నారు. బిజెపి ప్రమాదాన్ని గమనించి దేశ ప్రజలు 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. జమిలి ఎన్నికల వల్ల రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి దెబ్బ తింటుందన్నారు. రాజ్యాంగ సవరణలు చేయాల్సి వస్తుందన్నారు. దేశంలో ప్రజలు నిరు ద్యోగం, అధిక ధరలు, పౌష్టికాహార లేమి, అనా రోగ్యం, అవిద్య వంటి సమస్యలతో బాధపడు తుంటే వాటి గురించి ఆలోచించకుండా ప్రజలను గందర గోళపరిచే విధానాలకు బిజెపి పూనుకుం టుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ప్రజా సంఘాలు స్పందించాలని కోరారు.ఈ సదస్సుకి సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ ఆహ్వానం పలుకగా, ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు వందన సమర్పణ చేశారు.

'చెకుముకి'లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యంత్రాంగం

ఏలేశ్వరం విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ఏలేశ్వరం శ్రీవిద్య విద్యాసంస్థల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జి.శ్రీకాంత్ మాట్లాడారు. తమ పాఠశాల 8వ తరగతి విద్యార్థి జి.శాంతివర్ధన్, 9వ తరగతి విద్యార్థిని షేక్ సన, 10వ తరగతి విద్యార్థి వి.హరిప్రియ బృందం 40 మార్కులకు గాను 32 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టివి.నాయుడు, ప్రిన్సిపల్ టి.దమయంతి, ఎ.చైతన్య ఉపాధ్యాయులు అభినందించారు. **కాజులూరు** స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో మండల జనవిజ్ఞాన వేదిక కన్వీనర్లు శీరం దుర్గాప్రసాద్, రాయుడు సుధీర్ ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం పంపన కృష్ణ మూర్తి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎస్.డేవిడ్ మాట్లాడారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు, జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో మంజేరు ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు. **రౌతులపూడి** స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో చెకుముకి పోటీలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం కోళ్ల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో సీనియర్స్ భాగంలో రౌతులపూడి పాఠశాల ప్రథమ బహుమతి, జూనియర్స్ భాగంలో శ్రీహర్ పబ్లిక్ స్కూల్ ప్రథమ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు అచ్చిరాజు, ఉపాధ్యాయులు వెంకటరమణ, వరప్రసాద్ పాల్గొన్నారు. **కరప** స్థానిక హైస్కూల్లో చెకుముకి సంబరాలు నిర్వహించారు. గురజనాపల్లి హైస్కూల్ విద్యార్థులు సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలోనూ నిలిచారు. ప్రయివేటు స్కూల్స్ నుంచి ఎస్తేరు పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు కెవి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వి.శ్రీరామారావు, హెచ్ఎం శ్రీనివాస్, యంగ్ మైండ్ సంస్థ కన్వీనర్ వెంకటరమణ, అలీమ్ పాల్గొన్నారు. **ప్రత్తిపాడు** స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల సీనియర్స్ విభాగంలో ధర్మవరం ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రయివేట్ పాఠశాలల విభాగంలో అఖిల్ టాలెంట్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి డి.రాజబాబు, జిల్లా ఉపాధ్యక్షులు వివి.రమణ, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ రామలింగేశ్వర రావు, జిఎస్ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

ఏలేశ్వరం శ్రీవిద్య విద్యా సంస్థ విద్యార్థులు

రఘుపతి వెంకటరత్నం నాయుడుకు నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

సంఘ సంస్కర్త, స్వర్గీయ రఘుపతి వెంకట రత్నం నాయుడు జయంతి సందర్భంగా యుటిఎఫ్ ఘన నివాళులు అర్పించింది. జిల్లా క్రీడామైదానం వద్ద గల ఆయన కాంస్య విగ్రహానికి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చక్రవర్తి, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సత్తిరాజు, ఆర్‌విఎస్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్‌వి.రమణ, పి.మధుకుమార్, ఎంవి.రమణ, పలివెల వీరబాబు, ఎంవి రమణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రఘుపతి వెంకటరత్నం వంటి మహనీయుడు కాకినాడలో సేవలు చేయడం చాలా అదృష్టమన్నారు. పిఆర్ కళాశాల ప్రిన్సిపల్‌గా తొలిసారిగా మహిళలకు ప్రవేశం కల్పించారని తెలిపారు. వేశ్యా వత్తి నిర్మూలనకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబటి రామకృష్ణ, తుమ్మల రామస్వామి, మలక వెంకట రమణ, పలివెల వీరబాబు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక ఆర్‌టిసి డిపో కండక్టర్ ఎన్.శ్రీనివాసరావుపై అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కార్మిక సంఘాల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం డిపో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి యుబిఎం.కుమార్, ఎన్ఎంయు అసోసియేట్ కార్యదర్శి ఎన్‌పి.రావు, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్‌పి.రావు మాట్లాడారు. కండక్టర్ శ్రీనివాసరావును డిపో మేనేజర్ అకారణంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. ఈ సస్పెన్షన్‌లో ఎటువంటి మార్గదర్శకాలు పాటించలేదన్నారు. ఆర్‌టిసి కార్మికుల ఉద్యోగ భద్రత చట్టం 1/2019కి వ్యతిరేకంగా కండక్టర్‌ను సస్పెండ్ చేశారని అన్నారు. తక్షణమే సస్పెన్షన్‌ను రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు కె.రవి, గ్యారేజీ చలం, అప్పలరాజు, కెఎస్‌కె.రావు, ఎవిఎన్.రావు, పి.అనురాధ, బిసిహెచ్.శ్యామల, డి.విజయ పాల్గొన్నారు.

బాలయోగి సేవలు మరువలేం

ప్రజాశక్తి - తాళ్లరేవు

లోక్‌సభ మాజీ స్పీకర్, కీర్తిశేషులు జిఎంసి.బాలయోగి సేవలు మరువలేమని పలువురు అన్నారు. మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన ప్రాంగణం, నీలపల్లి జమ్మి చెట్టు ప్రాంతంలో ఉన్న బాలయోగి విగ్రహానికి కూటమి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ, జక్కల ప్రసాద్ బాబు, మందాల గంగ సూర్యనారాయణ, కట్ట త్రిమూర్తులు, చిట్టూరి కల్కిమూర్తి మాట్లాడారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు అన్నారు. మంగళవారం రమణయ్యపేటలో వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయస్సు రీత్యా వృద్ధులు కావచ్చు కానీ మానసికంగా యువతగా ఉండాలని అన్నారు. నిరంతరం సంతోషంగా ఉంటూ పదిమందితో కలిసి సమయాన్ని వెచ్చించడం వలన మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కు సేవలు అందిస్తున్న మాజీ సర్పంచ్ రత్నప్రసాద్, డివి.సత్యనారాయణ, సంగిశెట్టి వెంకట రమణమూర్తిలను ఘనంగా సత్కరించారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఒక అంగన్‌వాడీ కార్యకర్త, 3 ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఒ జి.ఉష ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని శెట్టిగపేట అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త పోస్టు బిసి బికి కేటాయించినట్లు తెలిపారు. పట్టణ పరిధిలో మట్టలదొడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా పోస్టు బిసి ఎకు, గాంధీనగరం కేంద్రం ఆయా పోస్టు జనరల్‌కు, సామర్లకోట మండల పరిధిలోని వికె.రాయపురం కొత్తూరు కేంద్రం ఆయా పోస్టు ఎస్‌సికి కేటాయించినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల పోస్టులకు 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల మధ్య వయసులైన వివాహిత మహిళలు అర్హులన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ నెల 5 వ తేదీలోగా దరఖాస్తులను ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

తహశీల్దార్‌కు సైబర్ మోసగాడు మెసేజ్

ప్రజాశక్తి - శంఖవరం

స్థానిక తహశీల్దార్ పోతురాజుకు సైబర్ మోసగాడు రూ.50 వేలను అర్జెంట్‌గా పంపించాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఫోటోను డిపిగా పెట్టి మెసేజ్ పంపించాడు. మంగళవారం తాను అర్జెంటు మీటింగ్‌లో ఉన్నానని, 99 888 1942 2520 నెంబర్‌కు రూ.50 వేలు పంపాలని తహశీల్దార్ పోతురాజు ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. దీంతో తహశీల్దార్ కలెక్టర్ కార్యాలయానికి ఆ మెసేజ్‌ను పంపించారు. వెంటనే కలెక్టర్ షాన్ మోహన్ అప్రమత్తం అయ్యారు. సైబర్ క్రైం పోలీసు లకు ఫిర్యాదు చేశారు.

96.77 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - కాజులూరు

పింఛన్లు పంపిణీ 96.77 శాతం పూర్తయిందని ఎంపిడిఒ సి.నాగేశ్వరశర్మ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 23 సచివాలయ పరిధిలో 10,054 పింఛన్లకుగాను 9,647 మందికి పింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పింఛన్లు తీసుకోలేని వారికి బుధవారం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



రాష్ట్ర స్థాయి క్రీడలకు పలువురి ఎంపిక

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ కబడ్డీ, ఖో ఖో క్రీడలకు సామర్లకోట విద్యార్థులు 8 మంది ఎంపికైనట్టు బచ్చు ఫౌండేషన్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ, జడ్‌పి బాలికోన్నత పాఠశాల హెచ్ఎం యు.మీనా మాధురి, జి.మెడపాడు జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం జి పాండవులు తెలిపారు. జిల్లా స్థాయి కబాడీ పోటీలో ప్రతిభను చాటుకున్న సత్య శ్రీవల్లి (అండర్ 17), అరుణశ్రీ (అండర్ 14) రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు హెచ్ఎం తెలిపారు. బచ్చు ఫౌండేషన్ పాఠశాల నుంచి అండర్ 14 విభాగం ఖోఖోకు వర్షిణి, జి.లక్ష్మి, గౌతమ్, అండర్ 17 విభాగం కబాడీకి సిహెచ్.కార్తిక్ ఎంపికైనట్టు హెచ్ఎం తెలిపారు. జి.మెడపాడు ఉన్నత పాఠశాల నుంచి అండర్ 14 వాలీబాల్‌కు జానా అస్మిత, బాలుర విభాగం నుంచి ఎం.వినయ్‌కుమార్ ఎంపికయ్యారని హెచ్ఎం తెలిపారు. **తాళ్లరేవు** మండలంలోని కోరంగి పంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలెం హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ హెచ్ఎం కెఆర్‌కె.సాయిప్రసాద్ తెలిపారు. హ్యాండ్ బాల్ అండర్-17 బాలుర విభాగంలో కొపనాతి గణేష్, అండర్-17 బాలికల విభాగంలో చెక్కా హేమలత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 బాలుర విభాగం నుంచి హ్యాండ్ బాల్‌కు పినపోతు ధనుష్, కొపనాతి దేవీ శరత్‌కుమార్, రగ్బీ క్రీడలో కర్రి రామ్‌చరణ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. **పిఠాపురం** రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు పట్టణానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయినట్టు కోచ్ పి లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి బాక్సింగ్ సెలక్షన్స్‌లో మహిళా విభాగంలో 57 కేజీల భాగంలో కె హరిణి, ఓపెన్ వెయిట్ కేటగిరిలో జె ఐశ్వర్య, పురుషుల 75 కేజీల విభాగంలో జెఆర్.ఆదిత్య ఎంపికయ్యారని తెలిపారు. విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

తాళ్లరేవు మండలం చినబొడ్డువెంకటపాలెం విద్యార్థులు

పెన్షన్‌దారుల మధ్య చినరాజప్ప పుట్టిన రోజు వేడుక

ఘనంగా ఎంఎల్‌ఎ చినరాజప్ప పుట్టిన రోజు

ప్రజాశక్తి - సామర్లకోట

ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పుట్టినరోజు వేడుకలను మంగళవారం పట్టణ, మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. హుస్సేన్‌పురం గ్రామంలో పెన్షన్‌దారుల మధ్య నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో టిడిపి నాయకులు, వికె.రాయపురంలో గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పెన్షన్‌దారులకు నాయకులు తినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, కౌన్సిలర్ బలుసు వాసు, హుస్సేన్‌పురం గ్రామ టిడిపి అధ్యక్షుడు చల్లా బుజ్జి, నాయకులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర దోపిడి దొంగల అరెస్ట్

రూ.70 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-అమలాపురం

అంతరాష్ట్ర దోపిడి దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పి కార్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి కృష్ణారావు మాట్లాడుతూ కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలోని వెంకటేశ్వరస్వామి గుడిలో గత నెల 4న పోయిన మొత్తం ఆభరణాలను రికవరీ చేశామన్నారు. రూ.70 లక్షల విలువైన 868 గ్రాముల బంగారు ఆభరణాలు, 8.56 కేజీల వెండి ఆభరణాలు దొంగలను నుండి స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సవర సూర్యం, సవర చిన్నారావు, సవర రజని, బత్తిని శ్రీకాంత్ జల్సాలకు, చెడు వ్యసనాలకు అలవాటుపడి, కొంతమందితో కలసి ఒక గ్యాంగ్ గా ఏర్పడ్డారని అన్నారు. సరైన భద్రతా ప్రమాణాలు లేని ఊరికి దూరంగా ఉండే దేవాలయాలను టార్గెట్ గా చేసుకుని దోపిడీలు చేయడం అలవాటుగా చేసుకున్నారని ఎస్‌పి తెలిపారు . ఈ గ్యాంగ్ ఒక కారు ను అద్దెకు తీసుకుని చోరీ చేయాలనుకున్న దేవాలయాలను ముందుగా రెక్కి నిర్వహించి ఆతరువాత చోరికి పాల్పడతారన్నారు. అదే విధంగా గత నెల 4న అమలాపురం వచ్చి కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని రెక్కి చేసి ఆదే రోజు రాత్రి చోరికి పాల్పడ్డారు. నేరస్తులు, మరికొంత మంది కలిసి శ్రీకాకుళం జిల్లాలో 37, విశాఖపట్టణం సిటీలో 1, ప్రకాశం జిల్లాలో 1, గుంటూరు జిల్లాలో 1, మెదక్ జిల్లాలో ఒక నేరానికి పాల్పడ్డారన్నారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన సిఐలు వీరబాబు, ప్రశాంత్ కుమార్, ఎస్ఐ శేఖర్ బాబులను ఎస్‌పి అభినందించి వారికి రివార్డులు అందజేశారు.కానిస్టేబుళ్లు అరిగెల సుభాకర్, బొక్కా దుర్గాప్రసాద్, లంకాడి శ్రీనివాస్, అర్జునరావు, కేతా రమణ, హరిబాబు, చిన్న ప్రసాద్ తదితరులు ఎంతో వ్యయప్రయాసల కోర్చి నిందితులను పట్టుకుని చోరీ సొత్తు రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించారని ఎస్‌పి తెలిపారు.

నిందుతల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారంతో ఎస్‌పి, సిబ్బంది

నేరాలు ఘోరాలు

ఉద్యోగం పేరుతో మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం

మాజీ మంత్రి విశ్వరూప్ తో సన్నిహితంగా వున్న ఫోటోలు తమకు చూపి ఉద్యోగాల ఆశ కల్పించి తమ వద్ద రూ.20 లక్షలు దోచేసుకున్నాడని అమలాపురం ఎస్పి బి. కష్ణారావుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి కి చెప్పి ఉద్యోగాలు గ్యారెంటీగా వేయిస్తానని సబ్బిత సుజన్ రెండేళ్లుగా తమను మోసం చేస్తున్నాడని తమకు న్యాయం చేయాలని వారు ఎస్‌పి ని కోరారు.

బాణసంచా తయారీదారులపై కేసు

ప్రజాశక్తి - పెరవలి

పిట్లవేమవరం గ్రామంలో అనుమతులు లేకుండా బాణ సంచాను తయారు చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పి.అప్పారావు తెలిపారు. సోమవారం రాత్రి దాడులు నిర్వహించి బాణ సంచాను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేశామన్నారు.

రెండు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి- కడియం

కడియం పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళు దగ్ధమయ్యాయన్ని రాజమహేంద్రవరం అగ్నిమాపక దళ అధికారులు తెలిపారు. అగ్ని మాపక అధికారి బి.శ్రీనివాసు తెలిపిన వివరాల మేరకు.. కోమటి ప్రభాకరరావు, కోమటి భాస్కరరావు కుటుంబాలు రెండు తాటాకిళ్లలో నివాసం ఉంటున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా మంటలు చుట్టూ ముట్టడంతో రెండు తాటాకిల్లు కాలి బూడిదయ్యాయి. రూ. 10 లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు తక్షణ సాయంగా ఒక్కొక్క కుటుంబానికి 20 కిలోల బియ్యాన్ని అందజేశారు.

నురగతో వస్తున్న కుళాయి నీరు

నమ్మండి ఇవి తాగునీరే...

ప్రజాశక్తి - సామర్లకోట

'ఈ ఫోటోలో ఉన్నది చెరుకు రసం అనుకుంటున్నారా? సాక్షాత్తు మున్సిపాలిటీ సరఫరా చేస్తున్న రక్షిత తాగునీరు'. గతంలో పసర రంగు నీరు సరఫరా అయ్యేది. ప్రస్తుతం నురగలు కక్కుతున్న నీరు వస్తోంది. గత కొద్దిరోజులుగా ఇక్కడ కుళాయిల్లో ఇదే మాదిరిగా తాగు నీరు సరఫరా జరుగుతోంది. గోదావరి ముడి జలాలను శుభ్రపరచే క్రమంలో ఆలం, క్లోరిన్ మొతాదులను ఒక క్రమపద్ధతిలో కలపక పోవడంతో ఇలాంటి పరిస్థితులేర్పడుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలకు సురక్షితమైన తాగు నీటిని అందించాల్సిన అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్య వైఖరిని అవాలంభిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజలకు సురక్షితమైన జలాలు అందించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

తెగుళ్ల నివారణతో పంట రక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి సాగులో తెగుళ్ల నివారించటం ద్వారా పంటను రక్షించుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త ఎఎస్.శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని రాయ భూపాలపట్నం రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఎఒ కె.సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఉద్యాన శాస్త్రవేత్త ఎం.జానకి ఆయిల్ ఫామ్ సాగులో వచ్చే రుగోస్ తెల్ల దోమ నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్ కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పశువులకు సంబంధించి రైతులకు తక్కువ వడ్డీ సదుపాయంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎడిఎ ఎస్.దైవకుమార్, రైతులు కల్తూరి శ్రీనివాస్, సానిపిని సురేష్, నల్లల శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా దసరా సంబరాలు

ప్రజాశక్తి - శంఖవరం

దసరా ఉత్సవాలు పురస్కరించుకుని కత్తిపూడిలోని మాధురి విద్యాలయంలో దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్కూల్ ఛైర్మన్ కడారి తమ్మయ్యబాబు, సీతాదేవి దంపతుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు నవ దేవత రూపాలతో నృత్య ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా తమ్మయ్యబాబు మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా రాణించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరపలో 97 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - కరప

మండలంలోని 23 గ్రామాల్లో 97 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ కె.అప్పారావు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటలు నుంచి అధికారులతో కలిసి గురజనాపల్లిలో ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి, సచివాలయ, అంగన్‌వాడీ, ఆశ కార్య కర్తలతో కలిసి పింఛన్లను పంపిణీ చేసినట్లు చెప్పారు.

ఆదిత్యలో స్వచ్ఛతా హి సేవ

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులతో సూరంపాలెం గ్రామంలో స్వచ్ఛతాహి సేవ కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 'మన పరిసరాలనే గాకుండా పర్యావరణ, పరిరక్షణ మరియు ప్రకృతిని కాపాడుకోవలిసిన బాధ్యత మన అందరిపై ఉందని, గాంధీ కలలు కన్న స్వరాజ్ స్థాపనకు, క్లీన్ ఇండియాకు కృషి చేయాలని సూచించారు. పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రల పరిసరాలు, మెయిన్ రోడ్ పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోశ్ని బాబురావు, పంచాయతి కార్యదర్శి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

మద్యం షాపుల సిబ్బంది విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎపి స్టేట్ బేవరేజీస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు ప్రభుత్వ మద్యం షాపులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మంగళ వారం విధులను బహిష్కరించారు. పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని మద్యం షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించారు. మద్యం షాపుల ఉద్యోగుల సంఘం నాయకులు రెడ్డి రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నూతన మద్యం పాలసీలో తమ ఉద్యోగాలు తొలగించకుండా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గొర్రెల మణికంతకుమార్, బేదంపూడి కిషోర్, కె.గంగాధర్, ఏగు ప్రసాద్ పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** మండలంలో పలు మద్యం షాపులను మూసివేసి సిబ్బంది తమ నిరసనను వ్యక్తం చేశారు. **సామర్లకోట** మండలంలో మద్యం షాపులను మూసి వేసి సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకం కాదని, గత ఐదేళ్లుగా ఈ ఉద్యోగాల మీదనే ఆధారపడి మా జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. నూతన మద్యం పాలసీతో తమ ఉద్యోగాలకు భద్రత లేకుండా పోతుందని అన్నారు. తమను తొలగించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 15 వేల కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆర్.అశోక్, చంద్రగిరి శ్రీను, ఎం.ప్రసాద్, ఎస్ మురళి, టి.వీరబాబు, పి.వెంకటేష్, గోవింద్, బి.రాజేంద్ర, డేవిడ్, ఆర్‌వెంకట్రావు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చిన్నారులకు విసనకర్రతో విసురుతున్న కుటుంబీకులు

రోగులకు ఉక్కపోత...

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ కోత కారణంగా రోగులు, చంటిబిడ్డలు ఉక్కపోతకు గురయ్యారు. ఆసుపత్రికి జనరటర్ సదుపాయం ఉన్నప్పటికీ దానిని ఉపయోగించకపోవడంతో సుమారు 6 గంటల పాటు రోగులు అప్పుడే పుట్టిన చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బలుసుల పేటలో చెట్లు నరికేందుకు వీలుగా మంగళవారం ఉదయం సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అయితే అదే ఫీడర్‌పై ప్రభుత్వ ఆసుపత్రి విద్యుత్ కనెక్షన్ ఉండటంతో ఆసుపత్రికి విద్యుత్ కోత తప్పలేదు. దీంతో రోగులు, చిన్నారులు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకూ ఇబ్బంది పడ్డారు. ఆసుపత్రిలో జనరేటర్ సదుపాయం ఉన్నా దానిని వినియోగించకపోవడంతో రోగులు అవస్థలు పడ్డారు. విసిన కర్రలు, అట్ట ముక్కలతో చిన్నారులకు గాలి విసురుతూ గడిపారు. ఉదయం 10 గంటల సమయంలో ఆసుపత్రి వైద్యాధికారులు వచ్చే వరకూ ఆసుపత్రికి విద్యుత్ సరఫరా లేదన్న విషయం సిబ్బంది వారి దృష్టికి తీసుకెళ్లలేదు. రోగుల ఇబ్బందిని పాత్రికేయులు వైద్యుల దృష్టికి తీసుకెళ్లడంతో ఉదయం 11 గంటలకు జనరేటర్‌ను వినియోగించి వార్డుల్లో విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. ఈ పరిస్థితి వలన సుమారు 6 గంటల పాటు రోగులు, చిన్నారులు ఇబ్బందులకు గురయ్యారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - కరప

మెటీరియల్‌ను అందిస్తున్న నిర్వాహకులు

నవోదయ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో మంగళవారం నవోదయ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు కెబి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ పరీక్ష రాసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యంగ్ మైండ్ సంస్థ వ్యవస్థాపకుడు వాకాడ చిన్న అందించిన స్టడీ మెటీరియల్‌ను ఎంఇఒల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుడు హాలీం, పులపకూర సత్యనారాయణ పాల్గొన్నారు.

'ఆదిత్య'లో వెబినార్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 3, 4 సంవత్సర విద్యారుథ్ధలకు 'ఇ-ప్లాన్' ఉపయోగించి ఎలక్ట్రికల్ డిజైన్‌ను సాధించడంపై ఆన్‌లైన్ వెబ్‌నార్‌ను నిర్వహించారు. విభాగాధిపతి డాక్టర్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దోలా సంజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - కిర్లంపూడి

స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల చట్టాలు, బాల కార్మికుల నిర్మూలన అంశాలపై వీరవరం సెక్టార్ సూపర్‌వైజర్ పి.భూసమ్మ అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో చిల్లంగి సెక్టర్ పరిధిలోగల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా ఉపాధి పనుల గుర్తింపు

ప్రజాశక్తి - కాజులూరు

గ్రామ సభల ద్వారా ఉపాధి పనులను గుర్తించడం జరుగుతుందని ఎపిఒ బివి.వెంకటలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 , 3 తేదీల్లో గ్రామ సచివాలయాలు వద్ద 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో ఏ ఏ పనులు నిర్వహించాలి, ఏ ఏ పనులు గుర్తించాలి అనే అంశాలపై పలు శాఖల అధికారులతో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామసభల్లో ఆయా గ్రామాలకు సంబంధించి కొత్త పనులు నిర్వహణ, మొక్కలు నాటడం, రహదారుల నిర్మాణం అనే అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.

మాంసం విక్రయదారులకు నోటీసుల జారీ

ప్రజాశక్తి - కాజులూరు

గాంధీ జయంతిని పురస్కంచుకుని గ్రామాల్లో మాంసం విక్రయదారులకు నోటీసులు జారీ చేసినట్లు ఇఒపిఆర్‌డి డి.కొండలరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మాంసం విక్రయాలపై నిషేధం ఉన్నందున, 2వ తేదీన మాంసం అమ్మేవారికి నోటీసులు జారీ చేసి విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు

జాబ్ మేళాలో 36 మంది ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక వికాస అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల కల్పన విభాగం మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో 36 మంది ఎంపికయ్యారు. ఇండో ఎంఐఎం కంపెనీ 14 మందిని, గూగుల్ పే కంపెనీ 22 మందిని తమ కంపెనీల్లో ఉద్యోగులుగా ఎంపిక చేసుకుందని జెసి టి.నిషాంతి అన్నారు. వీరికి నియమా కపు ఉత్తర్వులను జెసి చేతులు మీదుగా అందజేసినట్లు వికాస జిల్లామేనేజర్ జి .రమేష్ తెలిపారు.

వరద బాధితులకు విద్యార్థుల సాయం

ప్రజాశక్తి-అమలాపురం

వరద బాధితుల కోసం అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి (సమనస) జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు సిఎం సహాయ నిధి కి రూ.15 వేల చెక్కును జెసి టి.నిషాంతికి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల జి.నాగ సత్యనారాయణ, బి. సత్యనారాయణ, టిఎన్‌వి సుబ్రహ్మణ్యం, విద్యా కమిటీ ఛైర్మన్ ఎలిపే ముత్యాలబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

5న పిహెచ్‌సి ప్రత్యేక బ్లాక్ ప్రారంభం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర పిహెచ్‌సి ఆవరణలో బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బలుసు జానకి రామయ్య పర్యవేక్షణలో రూ.75 లక్షలతో నిర్మించిన ప్రత్యేక బ్లాక్ ఈనెల 5న ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, స్థానిక ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పిహెచ్‌సి బ్లాక్ ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం పిహెచ్‌సి వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో బలుసు జానకి రామయ్య తదితరులు మాట్లాడారు.

27వ వార్డు కౌన్సిలర్ శ్రీరాములు మృతి

ప్రజాశక్తి రామచంద్రపురం

పట్టణంలోని,27వవార్డ్ కౌన్సిలర్ కట్టా శ్రీరాములు (70) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు రామచంద్రపురం పరిసర గ్రామాల్లో ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ గా ఆయన గతంలో పనిచేశారు. వార్డెన్ శ్రీరాములుగా అందరికీ సుపరిచితులు. మున్సిపల్ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

టూరిజం డైరెక్టర్ రాంబాబుకు సన్మానం

ప్రజాశక్తి-ఆలమూరు

కొత్తపేట నియోజకవర్గ టిడిపిపరిశీలకులుగా వ్యవహరిస్తున్న వాసిరెడ్డి రాంబాబును రాష్ట్ర టూరిజం డైరెక్టర్‌గా నియమితులయ్యారు. పెనికేరులో జరుగుతున్న పింఛన్లు పంపిణీలో పాల్గొనడానికి విచ్చేసిన రాంబాబును కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో జాతీయ రక్తదాన దినోత్సవం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో మంగళవారం జాతీయ స్వచ్ఛంద రక్తదానం దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో మోడరన్ కాలేజీ విద్యార్థులు స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ తొగర మూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ వీరభద్రుడు, సునీత, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-కాట్రేనికోన

హైస్కూల్ స్థాయిలో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు పలు విషయాలపై ఎస్ఐ అవినాష్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. పి.లక్ష్మివాడ జడ్ హైస్కూల్లో బాలికలకు మహిళా సంరక్షణ, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, ప్రమాదాలు మీద అవగాహన, సైబర్ నేరాల మీద అవగాహన, లైంగిక వేధింపులు, వారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

ఉచిత ఇసుక హామీని అమలు చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి సూరిబాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సిరపరపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక లభించక పోవడం,రేట్లు అధికం కావడం, విచ్చలవిడి అవినీతి వల్ల ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోవడానికి ఇసుక రాజకీయం కూడా ఒక కారణమన్నారు. ఇసుక ఉచితంగా ఇస్తామని ఎన్నికల్లో ప్రకటించిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయినా పూర్తిస్థాయిలో ఉచిత ఇసుక లభ్యం కావడం లేదన్నారు. .చేతినిండా పని లేక లక్షలాది కార్మిక కుటుంబాలు అవస్థలు పడుతున్నాయన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4 వ తేదీన స్థానిక కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో భవన నిర్మాణరంగంలోని అన్ని విభాగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీలంశెట్టి పండు, పాసిల రమణ, తైనాల శ్రీను, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గడిగట్ల సత్తిబాబు,డి క్రాంతి కుమార్,ప్రజానాట్యమండలి నాయకులు దారపురెడ్డి కృష్ణ పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం మండలంలోని పులిమేరులో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో కాంట్రాక్టు కార్మికులను తొలగించడాన్ని నిరసిస్తూ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణపై కపట నాటకాలు ఆడుతున్నారన్నారు. రాత్రికి రాత్రే 4290 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. వెంటనే తొలగించిన కార్మికులందరికీ విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం నాయకులు కె.ముసలిబాబు, పి.అన్నవరం, నారాయణరావు, భూషణం పాల్గొన్నారు.

యానాం వార్తలు

విద్యార్థులకు క్రమశిక్షణపై వరిస్తున్న దాట్ల దేవదానం రాజు

చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక మహాత్మా గాంధీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక యానాం కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు మంగళవారం నిర్వహించారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన 10 బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. కమిటీ అధ్యక్షులు ఆనాల వీరభద్రరావు పరీక్ష ప్రారంభించగా, గౌరవాధ్యక్షులు దాట్ల. దేవదానం రాజు విజేతలను ప్రకటించారు. మహాత్మా గాంధీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన శివరామకృష్ణ, రుద్ర, పుష్పక్ బృందం ప్రథమ స్థానంలోనూ, ప్రయివేటు పాఠశాలల నుంచి నల్లం రెసిడెన్షియల్ కాన్సెప్ట్ స్కూల్ అర్పిత, శ్రీలాస్య, అఖిల్ బృందం ప్రథమ స్థానం, ప్రభుత్వ పాఠశాలల నుంచి పికె.ప్రభుత్వ పాఠశాల గిరియాం పేట నాగదేవి, గణేష్, సుదర్శన్ జట్టు ద్వితీయ స్థానం, ప్రయివేట్ పాఠశాలల నుంచి నారాయణ ఈ టెక్నో పాఠశాల విద్యార్థులు యశస్వి, నాగసాయి, శ్రీభవ్య జట్టు ద్వితీయ స్థానం సాదించారు. ప్రథమ స్థానం పొందిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలకు చెందిన రెండు జట్లకు అక్టోబరు 27 న జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్సు సంబరాలకు హాజరవాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి.సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు మోహిబుల్లాఖాన్, కార్యకర్తలు టి.శ్రీనివాస్, ఎం.బాలకృష్ణ, క్రాంతికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రీమ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా యానాం మహాత్మా గాంధీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అంశంపై పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల్లో డ్రీమ్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రయివేటు స్కూల్ యానాం రీజియన్ స్థాయిలో ప్రథమ స్థానం పి. లోకేశ్వరి, రీజియన్ సెకండ్ పి.సుమ ప్రతిభ కనబరిచారు. ప్రయివేటు స్కూల్ సీనియర్ స్థాయిలో నాల్గవ స్థానం ఎం.కళ్యాణ్ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా డ్రీమ్స్ స్కూల్స్ ఛైర్మన్ శేరు వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతోపాటు, కలలు, చేతిపనులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల మేనేజర్ శేరు వర్మ, హెచ్ఎం మాథ్యూ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

జిఎంసి బాలయోగికి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

యానాం సమాచార శాఖ ఆధ్వర్యంలో జిఎంసి.బాలయోగి జయంతిని మంగళవారం నిర్వహించారు. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం సమీపంలో ఉన్న జిఎంసి.బాలయోగి విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కండవల్లి రామకృష్ణ, సిఐ షణ్ముఖం, ఎస్ఐ నూకరాజు, ప్రభాకరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కవితా విశ్లేషణ పోటీల్లో ఆదిత్య విద్యార్థికి బహుమతి

ప్రజాశక్తి - కాకినాడ

అభ్యుదయ రచయితల సంఘం కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కవితా పఠన, విశ్లేషణ పోటీల్లో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి బహుమతి సాధించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. డాక్టర్ అద్దేపల్లి రామ్మోహన్‌రావు కవితా పఠన, విశ్లేషణ కార్యక్రమం అరసం ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌టియు భవన్‌లో జరిగింది. ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి డిఎస్.శ్రీ భావన డాక్టర్ అద్దేపల్లి 'మెరుపు పువ్వు' పుస్తకంలో 'నాకు జీవితం కవిత్వం వేరు వేరు కాదు' అనే కవిత పై విశ్లేషణ చేసి తృతీయ బహుమతి సాధించింది. పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, తెలుగు విభాగాధిపతి తేజేశ్వరరావు అభినందించారు.

దస్తావేజులు పడిపోయినది

[illegible] 3347/2003 ది.08-11-2003 [illegible] ది.16-09-2024 [illegible]

[illegible]
W/o [illegible]
సెల్: 9848851887

దస్తావేజులు పడిపోయినవి

[illegible] డి.సి. నెంబర్ 923/1977 [illegible] 20.6 లో య.0.19 సెంట్లు, [illegible] 20.7 లో య.0.17 సెంట్లు, [illegible] 20.8 లో య.0.24 సెంట్లు [illegible]

[illegible]
S/o [illegible]
D no 1 53, [illegible]
సెల్: 9640886777

మహారాష్ట్రశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.744/2023 In A.S.No.86/2023
Between:
[illegible] ...Petitioner/Appellant
మరియు
[illegible] ...Respondent
To:Respondent:
[illegible] S/o. [illegible], వయస్సు 47 సంలు, [illegible]
[illegible] ది.25-10-2024 [illegible] 10.30 [illegible]
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.వి.చలపతి
అడ్వకేట్, 9-11-136, గాంధీ విగ్రహం దగ్గర, [illegible], గాంధీనగర్, కాకినాడ, సెల్: 98482 60426

మహారాష్ట్రశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
A.S.No.86/2023
Between:
[illegible] ...Appellant
మరియు
[illegible] ...Respondent
To:Respondent:
[illegible] S/o. [illegible], వయస్సు 47 సంలు, [illegible]
[illegible] ది.25-10-2024 [illegible] 10.30 [illegible]
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.వి.చలపతి
అడ్వకేట్, 9-11-136, గాంధీ విగ్రహం దగ్గర, [illegible], గాంధీనగర్, కాకినాడ, సెల్: 98482 60426

మహారాష్ట్రశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కాకినాడ వారి కోర్టులో
F.D.P.NO:5/2021 In
O.S.NO:469/2017
Between:
1. [illegible] ...పిటిషనర్/వాది
మరియు
1. [illegible] ...రెస్పాండెంట్/ప్రతివాదులు
To
[illegible] వయస్సు 41 [illegible] 4-112/1 [illegible] వయస్సు 36 [illegible] 4 112/1 [illegible]
[illegible] substituted service [illegible] ది. 17-10-2024 [illegible] 10.30 [illegible]
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
[illegible]
ది.01-10-2024. సెల్.9701848214

మహారాష్ట్రశ్రీ [illegible] సివిల్ జడ్జి ([illegible]) గారి కోర్టులో..
IA No: 278/2024 IN OS No:120/2015
[illegible] ...DHR
మరియు
1) [illegible] ...రెస్పాండెంట్/ప్రతివాదులు
To,
R11) [illegible]
W/o [illegible]
[illegible] IA No:278/2024, IA No: 279/2024, IA No:280/2024 మరియు IA No: 281/2024 [illegible] ది.17-10-2024 [illegible] 10:30 [illegible] 4 [illegible]
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా ది. 17-10-2024
[illegible]